# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

నిజం News Voice of Truth

సూర్యాపేట | మంగళవారం | 1-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 35 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్‌లోని హయత్ నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. లక్ష్మీప్రియ కాలనీలో గల ఒక ప్లాస్టిక్ గోదాంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపు చేస్తున్నారు. ఈ దుర్ఘటనలో దాదాపు రూ. 20 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం..

## మావోయిస్టు అగ్రనేత రేణుక మృతి

- ఆమె తలపై రూ.25 లక్షల రివార్డు
- రేణుక స్వస్థలం వరంగల్ జిల్లా కడవెండి






చర్ల,మార్చి 31(నిజం చెపుతాం)ఛత్తీస్గఢ్ దండకారణ్యంలో మరోసారి కాల్పుల మోత మోగింది. దంతెవాడ - బీజా పూర్ సరిహద్దులో మావోయిస్టులు సంచరిస్తు న్నారనే సమాచారం మేరకు పోలీసులు స్పెషల్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా దళాలకు, మావోయిస్టుల మధ్య భీకరంగా ఎదు రుకాల్పులు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్ మావోయిస్టు ముఖ్య నాయకురాలు రేణుక అలియాస్ చైతే అలియాస్ సరస్వతి మృతి చెందినట్లు దక్షిణ బస్తర్ డీఐజీ కమలోచ్ కశ్యప్ తెలిపారు. ఆమె తలపై రూ.25 లక్షల రివార్డు ఉందన్నారు. దండకారణ్యం స్పెషల్ జోనల్ కౕమిటీ సభ్యురాలిగా రేణుక ఉన్నారు. ఆమె స్వస్థలంతెలంగాణలోని వరంగల్ జిల్లా కడవెండి గ్రామం. రేణుక 35 ఏళ్ల క్రితం మావోయిస్టు ఉద్యమానికి ఆకర్శితురాలై పార్టీలో చేరినట్లు సమాచారం. ఘటనా స్థలం నుంచి రేణుక మృతదేహంతో పాటు తుపాకీ, ఇన్సాస్ రైఫిల్, మందుగుండు సామగ్రి, బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ భారీ పెట్టుబడులు

### - సీఎం రేవంత్ రెడ్డితో వాన్గార్డ్ సంస్థ ప్రతినిధులతో భేటీ

- మొట్టమొదటి గ్లోబల్ పాబిలిటీ సెంటర్ ని హైదరాబాద్లో స్థాపించాలనే నిర్ణయం
- మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పి తొలి జీసీసీ ఇదే కావటం విశేషం
- దాదాపు 2,300 మంది సభ్యులకు ఉపాధి కల్పిస్తామని స్పష్టం
- ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుంది
- ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తాం
- హైదరాబాద్లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రపంచంలోనే ప్రముఖ కంపెనీల్లో ఒక టైన వాన్గార్డ్ సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ముఖ్యమంత్రితో సమావేశం తర్వాత భారత్ లో మొట్టమొదటి గ్లోబల్ పాబిలిటీ సెంటర్ ని హైదరాబాద్లో స్థాపించాలనే నిర్ణయించినట్లు ప్రకటించారు.

మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పి తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. ఈ ఏడాది చివర్లో అధికారికంగా కార్యాలయాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో దాదాపు 2,300 మంది సభ్యులకు ఉపాధి కల్పిస్తామని స్పష్టం చేశారు.ఇక ఈ భేటీలో వాన్గా గార్డ్ సీఈవో సలీం రామ్జి, ఐటి విభాగం ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ జాన్ కొచర్, జిసిసి-వాన్గార్డ్ ఇండియా ప్రిన్సిపాల్, హెడ్ వెంకటేష్ నటరాజన్ సహా పలువురు పాల్గొన్నారు. అలానే తెలంగాణ ప్రభుత్వం తరపున తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం, సీఎస్ శాంతి కుమారితో సహా ఉన్నతాధికారులను హాజరయ్యారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ పై ప్రత్యేక దృష్టి సారించిన ఇంజనీర్లను నియమించుకునేందుకు యాజమాన్యం ఆసక్తి చూపిస్తున్నట్టు తెలుస్తోంది.హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించా తెలంగాణ రైజింగ్ విజన్లో భాగంగా హైదరాబాదు ప్రపంచానికి గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను మరింతగా ఉపయోగించుకోవడానికి. సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలు అందించడంలో జీసీసీ ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. అలానే హైదరాబాద్లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ను తమకు అనువైన చోటని, తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందిస్తామన్నారు. అంతే కాకుండా ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

## హెచ్సీయూ విద్యార్థుల ఆందోళనలకు అండగా ఉంటాం: కేటీఆర్



హైదరాబాద్: ఏం హక్కు ఉందని భూములు అమ్ముతున్నారని ప్రభుత్వాన్ని భావాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్లో హెచ్ఎస్సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్సీయూ భూములపై రాహుల్గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. హెచ్సీయూ విద్యార్థుల పోరాటానికి ౧ అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు స్పందించాలని డిమాండ్ చేశారు.

## ఓరుగల్లు దద్దరిల్లిపోయేలా బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ..

### – పది లక్షల జన సమీకరణ లక్ష్యం



- ఏప్రిల్ 27వ తేదిన బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు
- 27వ తేదీన హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి లో పార్టీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు సన్నాహాలు
- భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకాభిప్రాయం వ్యక్తం
-కొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని గులాబీ అధినేత కెసిఆర్ నిర్ణయం

2




## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి...

- ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లపై రాహుల్ స్పందన
- సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన
- పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా అనుమతులు ఎలా ఇస్తారని విమర్శలు
- ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ

2

## బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో కీలక పరిణామం

- ఐదుగురితో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు
- సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు
- సిట్ ప్రధాన అధికారిగా ఐజీ రమేశ్ నియామకం
- సభ్యులుగా సింధు శర్మ, వెంకటలక్ష్మీ, చంద్రకాంత్, శంకర్




హైదరాబాద్,మార్చి31(నిజం చెపుతాం) బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. సిట్‌ను ఏర్పాటు చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. సిట్ ప్రధాన అధికారిగా ఐజీ రమేశ్‌ను నియమించారు. ఇందులో సభ్యులుగా ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీలు చంద్రకాంత్, శంకర్ ఉన్నారు. ఇక బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే పంజాగుట్టతో పాటు సైబరాబాద్, మియాపూర్ పోలీస్ స్టేషన్లలో 25 మంది సెలబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ఇప్పుడు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై నెలన్నర రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని డీజీపీ జితేందర్... సిట్‌ను ఆదేశించారు.




## ఆస్తి పన్ను వసూళ్లలో జీహెచ్ఎంసీ సరికొత్త రికార్డు

- 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 2,012.36 కోట్లు వసూలైనట్లు వెల్లడి
- జీహెచ్ఎంసీ చరిత్రలో తొలిసారి రూ. 2 వేల కోట్లు వసూలు

2

## తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ సంచలన లేఖ

- ఓయూలో నిర్బంధ ఆంక్షలను విధించారంటూ మావోయిస్టు పార్టీ ఆగ్రహం
- మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదల
- ప్రశ్నించేవారి గొంతు నొక్కుతున్నారని మండిపాటు
- విద్యార్థుల పోరాటాలపై ఉక్కుపాదం మోపుతోందని ఆగ్రహం
- నిర్బంధ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్

2

కాంగ్రెస్ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉస్మానియా యూనివర్శిటీలో నిర్భంద ఆంక్షలను విధించడాన్ని విమర్శిస్తూ సంచలన లేఖను విడుదల చేసింది. మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట ఈ లేఖ విడుదలయింది. నేటి పాలకుల కారణంగా ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని తెలిపింది.



# ఆస్తి పన్ను వసూళ్లలో జీహెచ్ఎంసీ సరికొత్త రికార్డు

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆస్తి పన్ను వసూళ్లలో ఒక మైలురాయిని చేరుకుంది. నగర పరిధిలో పన్ను వసూళ్లు ఈ రోజు రూ. 2 వేల కోట్ల మార్కును అధిగమించాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 2,012.36 కోట్లు వసూలైనట్లు జీహెచ్ఎంసీ ఒక ప్రకటనలో తెలిపింది.జీహెచ్ఎంసీ చరిత్రలో ఆస్తి పన్ను వసూళ్లు రూ. 2 వేల కోట్లు దాటడం ఇదే మొదటిసారి అని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పేర్కొంది. వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్) పథకం ద్వారా రూ. 465.07 కోట్లు వసూలయ్యాయని వెల్లడించింది.

# ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి...

కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల సముద్ర తీరాల్లో (ఆఫ్ షోర్ మైనింగ్) తవ్వకాలకు అనుమతిస్తూ జారీ చేసిన టెండర్లను రద్దు చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభావాలను క్షుణ్ణంగా అంచనా వేయకుండా ప్రైవేట్ సంస్థలకు సముద్ర గనుల తవ్వకాల కేటాయింపులు చేయడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. "కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ తీరాల్లో సముద్ర గనుల తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిన నిర్ణయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ప్రధాన మంత్రికి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు.పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా సముద్ర గనుల తవ్వకాల టెండర్లను జారీ చేసిన విధానానికి వ్యతిరేకంగా తీర ప్రాంత ప్రజలు నిరసన తెలుపుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల తమ జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరించారు.2023లో సవరించిన ఆఫ్ షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టంపై తీవ్ర అభ్యంతరాలు ఎదుర్కొన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు, పగడపు దిబ్బలకు నష్టం మరియు చేపల నిల్వలు తగ్గిపోవడం వంటి ప్రతికూల ప్రభావాలు కలుగుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

# తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ సంచలన లేఖ

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారని మండిపడింది. నియంతృత్వ విధానాలను అమలు చేస్తూ పౌరుల స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని విమర్శించింది. ఓయూలో ధర్నాలు, ఆందోళనలు, నిరసనలు చేయకూడని ఈ నెల 13న యూనివర్శిటీ రిజిస్ట్రార్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆ లేఖలో తెలిపింది. ఈ ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని శిక్షిస్తామని హెచ్చరించిందని... విద్యార్థుల పోరాటాలపై ఉక్కుపాదం మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు దేశాన్ని నాశనం చేసేలా ఉన్నాయని మావోయిస్టు పార్టీ వ్యాఖ్యానించింది. నిజాం మొదలు నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఓయూ విద్యార్థులు ఇప్పటికీ పోరాడుతున్నారని... తెలంగాణ సామాజిక, ఆర్థిక, రాజకీయ పోరాటాలలో క్రియాశీలంగా పాల్గొన్నారని తెలిపింది. నేటి దోపిడీ పాలక వర్గాలు నిరంకుశ బూర్జువా వర్గాల ప్రయోజనాలను రక్షించడమే తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాయని మండిపడింది. ఓయూలో విధించిన నిర్బంధ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఈ ఆంక్షలను ఎత్తివేసేంత వరకు విద్యార్థులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చింది.

# ఓరుగల్లు దద్దరిల్లిపోయేలా బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ..

ఏప్రిల్ 27వ తేదిన బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 27వ తేదీన హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి లో పార్టీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు సన్నాహాలు మొదలుపెట్టారు. ఇక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.భారీ బహిరంగ సభకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించి కొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని గులాబీ అధినేత కెసిఆర్ నిర్ణయించిన క్రమంలో భారీ బహిరంగ సభకు ఇప్పటి నుంచే ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. మొత్తం సభకు ఇతర అవసరాలకు దాదాపు 1200 ఎకరాల వరకు అవసరమని అంచనా వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు రూట్ మ్యాప్ తో పాటు సభనిర్వహణ స్థలాన్ని ఇటీవల పరిశీలించారు.పది లక్షల జన సమీకరణ లక్ష్యం బీఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ది సుదర్శన్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. దాస్యం వినయ్ భాస్కర్, వొడితెల సతీష్ బాబు తదితరులు ఇప్పటికే సభా స్థలాన్ని పరిశీలించారు. అధినేత ఆదేశాలతో జన సమీకరణ పైన దృష్టి పెట్టిన నేతలు దాదాపు పది లక్షల మంది జనాభాను సమీకరించాలని ప్లాన్ చేస్తున్నారు.ఈ రజతోత్సవ సభతో పార్టీ సత్తా చాటాలని ప్లాన్ చేస్తున్న గులాబీ నేతలు రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఈ సభకు జన సేకరణతో పాటు సభకు వచ్చే వారికి అందుకు తగ్గట్టు ఏర్పాట్లు కల్పించడానికి సిద్ధమవుతున్నారు. చింతలపల్లి, దామెర శివారులోని స్థలాన్ని బీఆర్ఎస్ నేతలు ఇప్పటికి అక్కడ కొంతమంది రైతులతో -నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కూడా తీసుకున్నారు.ట్రాఫిక్ ప్రాబ్లమ్ లేకుండా రూట్ మ్యాప్, ఏర్పాట్లు సభకు తరలి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్య చోటు చేసుకోకుండా రూట్ మ్యాప్ ను సైతం సిద్ధం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలు 40 నుంచి 50 వేల వరకు వస్తాయని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేయడం పైన ఫోకస్ చేశారు. ఎక్కడికక్కడ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా సభను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు సభకు వచ్చే జనాల కోసం పదిలక్షల వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని నిర్ణయించారు.

# బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 31(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ 12 శనివారం తేదీన భువనగిరి పట్టణంలో జరగబోయే వీర హనుమాన్ విజయ యాత్ర శోభాయాత్ర విజయవంతం చేయడం కోసం భువనగిరి పట్టణం బ్రాహ్మణవాడలోనీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సమావేశం నిర్వహించి వీర హనుమాన్ విజయ యాత్ర శోభయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తోట భాను ప్రసాద్ మాట్లాడుతూ...జరగబోయే ర్యాలీలో యువకులు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హిందువులందరూ పరిపూర్ణంగా ఈ శోభాయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.హిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ...గ్రామ గ్రామాన యువత తరలివచ్చి శోభాయాత్రని విజయవంతం చేసి హిందూ సంఘటన శక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కోశాధికారి చామ రవీందర్,జిల్లా సామాజిక సమరసత కన్వీనర్ కేమోజు,మల్లికార్జున చారి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు,వేణు విహెచ్పి భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్, సత్సంగ్ ప్రముఖ్, వల్లబోజు సతీష్,జిల్లా బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ బింగి భరత్ కుమార్,బజరంగ్దళ్ భువనగిరి పట్టణ కన్వీనర్ నమిలె నవీన్, ఆర్ఎస్ఎస్ సుదగాని ఆంజనేయులు, ఎం.కె.శ్రీధర్ హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి,భువనగిరి గణేష్, ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నపురం శ్రీశైలం,బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, హిందు వాహిని జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ చందు,పట్టణ అధ్యక్షులు రామరాజు ప్రధాన కార్యదర్శి ఉడతల భరత్,విహెచ్పి రామన్నపేట ప్రఖండ అధ్యక్షులు నోముల శ్రీనివాస్,అధ్యక్షులు కొండూరు శంకర్,బచ్చు రమేష్,పట్టణ సత్సంగ్ ప్రముఖ్ శ్రీనివాస్ చారి, భువనగిరి మండల కార్యదర్శి రెడ్డబోయిన బాలరాజు,బీబీనగర్ మండల అధ్యక్షులు రాజు,బీజేవైఎం పట్టణ అధికార ప్రతినిధి సాయి కిరణ్,సాయి కృష్ణ, నాగరాజు,మల్లికార్జున్, రావుల సంతోష్, వాస సాయి చరణ్, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ హిందు వాహిని ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసభ్యకరమైన అందాల పోటీలను రద్దు చేయాలి

**- మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ**






మోటకొండూరు: మార్చి 31(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామ శాఖలో భారత జాతీయ మహిళా సమైక్య మోటకొండూరు మండల మహిళ మూడవ మహాసభ సిపిఐ కార్యాలయంలో మంచాల పద్మ అధ్యక్షతన జరిగినది మహా సభకు ముందుగా జాతీయ మహిళా సమైక్య జెండాను యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ జెండా ఆవిష్కరించారు. అనంతరం మహాసభలో పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దేశంలో మహిళలకు జరుగుతున్నటువంటి అత్యాచారాలు అఘాయిత్యాలపై మహిళలను చైతన్యపరిచి సంఘటితంగా పోరాటాలు చేయవలసిన బాధ్యత మహిళలదే అని అన్నారు. రాష్ట్ర స్థాయిలో మహిళలకు రక్షణ కరువైందని మహిళలపై అత్యాచారాలు మానభంగాలు వ్యక్తిగత హింసలకు పాల్పడుతున్న నేరాలను చట్టాలు అవలంబించడంలో విఫలం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు చట్టసభలలో సగం రిజర్వేషన్ స్థాయిని అమలు పరచడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ప్రభుత్వాలు అసభ్యకరమైన అందాల పోటీలను రద్దు పరచాల్సిన బాధ్యత ప్రభుత్వాందే అని అన్నారు. మహిళల అభివృద్ధి సాధికారతను సాధించేంత వరకు మహిళా సంఘాలు ఐక్యంగా ఉద్యమాలు పోరాట నిర్వహించాల్సిన బాధ్యత మనదే అని అన్నారు. మిస్ వరల్డ్ అందాల పోటీలను రాష్ట్ర ప్రభుత్వము ప్రోత్సహించడానికి తప్పుపట్టారు రాష్ట్ర ప్రభుత్వము మహిళలకు ఉద్యోగ సృష్టికి పథకాలను ప్రవేశ పెట్టడంలో మహిళా భద్రతను నిర్ధారించడంలో మహిళపై జరుగుతున్న హింసాత్మకమైన చర్యలపై తగిన చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ అమలు పరచడంలో కొంత మేరకు బస్సులలో మహిళలకు రవాణా రంగంలో ప్రాధాన్యతను ఇచ్చిన మీగతా గ్యారంటీ పథకాలు అమలు కొరకు ముఖ్యంగా వృద్ధాప్య వికలాంగుల ఒంటరి మహిళల పెన్షన్ సౌకర్యము అర్హులైన పేద మహిళలందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి నివేశ స్థలాలను అందజేయడంలో ప్రభుత్వంపై మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలను చైతన్యపరిచి ఉద్యమాలు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి గాదేగాని మాణిక్యం సంయుక్తంగా మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై వివక్షత చూపిస్తున్నారని మహిళలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్ మహిళలకు సాధికారత పూర్తి స్థాయిలో అమలయినప్పుడే మహిళలకు రక్షణగా చట్టాలను కఠినంగా అమలు పరచాలని అన్నారు మహాసభలో పిలుపునిచ్చారు.ఈ మహాసభలో పాల్గొన్న మహిళా సంఘం నాయకులు మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మంచాల రాధమ్మ రేపాక ఉమా శనిరం భాగ్యమ్మ మంచాల పద్మ మంచాల మాధవి ఆలేటి సబిత నల్ల మహేశ్వరి నాగమ్మబోళ్ల స్వప్ననల్ల మహేశ్వరి ఇంద్రియాల నాగమ్మమండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజుమండల నాయకులు పసుపులు నరసింహ,సునీలు,మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు...



**నకిరేకల్ మార్చి 31( నిజం చెపుతాం )** సోమవారంకేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామం నందు ఈద్గలో నమాజ్ (ప్రార్థన )పాల్గొని నకిరేకల్ నియోజకవర్గ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, మౌలానా, నజీరుద్దీన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ యుసుబ్ జానీ, మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం, ఎండి నాదం,హఫీస్, నిజాముద్దీన్, రఫీ, జావిద్, %ంఎ% జానీ పాషా, అల్తాఫ్, కలీం, మరియు తదితరులు పాల్గొన్నారు

**మునుగోడు మార్చ్31(నిజం న్యూస్):** మునుగోడు పట్టణ



కేంద్రంలో ని ఈద్గాలో ముస్లిం మత పెద్దలను, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో గడపటం చాలా సంతృప్తినిచ్చింది, హిందూ ముస్లింలు కలిసిమెలిసి సోదర భావం సమానత్వం సమైక్యత స్ఫూర్తిని నింపే విధంగా రంజాన్ వేడుకలలో పాల్గొని ముస్లీమ్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు యువనాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి,మేకల ప్రమోద్ రెడ్డి. ఈ కార్యక్రమం లో మునుగోడు మాజీ సర్పంచ్ పందుల నర్సింహా, మరియు మండల కాంగ్రెస్ నాయకులు సింగం గిరి,జిట్టగొని సైదులు,గ్రిగొర్,పందుల గంగాధర్,కురుపాటి సాగర్,దుబ్బ రవి,యసరాని దినేష్,మునుగోటి సాయి,పాలకూరి మహేష్,యరసాని సందీప్,దుబ్బ ప్రభాకర్ పాల్గొన్నారు...

**సంస్థాన్ నారాయణపురం,మార్చి31,(నిజం చెపుతాం):**భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ,శాంతి,సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను (ఈద్-ఉల్-ఫితర్),జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి అక్బర్ అలీ శుభాకాంక్షలు తెలిపారు.క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక,చింతనల కలయికే రంజాన్ పర్వదినం అన్నారు.అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు,తదితరులు పాల్గొన్నారు.




**డిండి మార్చి31, నిజం చెపుతాం** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు డిండి పట్టణ పరిధిలోని ఈద్గా ఎ ఖాద్రియ మైదానం వద్ద ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు వీక్షించి,ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపిన స్టేషన్ హౌజ్ ఆఫీసర్ రాజు .ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారురంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.. భగవంతుణ్ణి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు..ముస్లిం మైనార్టీలు తన జీవితాన్ని సౌధాన్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింప చేసుకునేందుకు ఉపయోగపడే సాదరమే ఉపవాస వ్రతమని అన్నారు.మత సామ్రాస్యతను పెంపొందించే పండుగ రంజాన్ అని తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అందరూ సంతోషము



జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లుపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేఖ్ ఉమర్, మహమ్మద్ ఖాయ్యుమ్, అబ్దుల్ ఖాదర్, కలీం, జవాద్, అబ్దుల్ రజాక్, అబ్దుల్లా,అన్వర్, రషీద్, మైనోద్దిన్, నూరుల్ హక్, సీరాజ్ మహారాజ్ , మోయిన్, సద్దాం, సోహేల్, ముస్లిం మత పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

**రాజపేట,మార్చి 31(నిజంచెపుతాం)** రాజపేట మండల



వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లిం సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మతసామరస్యానికి ప్రతీకగా హిందువులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి చిగుళ్ల లింగం పాల్గొని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండి. యూసుఫ్, తయ్యబ్ అలీ, గోరేమియా, సలావుద్దీన్, జాంగిర్, ఫయాజ్, అషు, యాకూబ్, అజ్గర్ పాషా, కరీం, యాకూబ్, ఆబిద్, జలీల్, మద్దుమ్, అజ్గర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# నేడు యాదగిరిగుట్టలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**- ప్రారంభించనున్న మంత్రి కోమటిరెడ్డి**

యాదగిరిగుట్ట,మార్చి31(నిజంచెపుతాంచెపుతాం) ఆలేరు నియోజకవర్గంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించేందుకు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం యాదగిరిగుట్టకు రానున్నారు. పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే కార్యక్రమంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభిస్తారు.



అనంతరం మహిళా సంఘాలకు రుణాలు పంపిణీ చేయనున్నారు.

# ఎంఎల్సిని సన్మానించిన మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికైన సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని సోమవారం మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎలుకలగూడెంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సత్యం కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, మాజీ సర్పంచులు జాల వెంకన్న, తాటికొండ సైదులు, నకిరికంటి యాదయ్య, జక్కల శ్రీను, జాజుల సత్యనారాయణ, జాజుల స్వామి, నడింపల్లి యాదగిరి, కాంగ్రెస్ నాయకులు మేడి యాదయ్య, అప్పారావు, కుమ్మం చెన్నారెడ్డి,మందుల సైదులు, రామ్ రెడ్డి, బొల్లం మహేష్, తీగల స్వామి, ముంత హేమంత్, బీసం కృష్ణ, జక్కలిమల్లేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట,మార్చి31(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండల వ్యాప్తంగా సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు మసీదులు, ఈద్గాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. చిన్న పెద్దలు పరస్పరం ఆలింగనం చేసుకునే పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట పట్టణంలో ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజులపాటు ముస్లింలు ఉపవాస దీక్షను చేయడం ప్రత్యేకతను చాటుతుందన్నారు. రంజాన్ పండుగను కుటుంబ సభ్యుల తో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు.

# మృతురాలికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 31 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణం, 23వ,వార్డు వల్లభ్ నగర్ కి చెందిన కీ||శే|| వి.ఎస్ కళావతి మరణించడం జరిగింది, ఇట్టి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.మాజీ మంత్రి వెంటగట్టు యాదవ్ రమేష్ గౌడ్,వాకిటి శ్రీధర్,తిరుమల్, కంచరవి బండారు కృష్ణ, ప్రేమ్ నాథ్ రెడ్డి ,పరంజ్యోతి, ఎండి జోహాబ్ హుస్సేన్, యుగంధర్ రెడ్డి, సూర్యవంశం గిరి , సునీల్ వాల్మీకి,చిట్యాల రాము , గాలిగల్ల క్రాంతి,బంగాలే రఘు, గాడుదుల మోహన్,ఉల్లెం సంతోష్, తోట శ్రీను



# డిండి పట్టణ కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు

డిండి మార్చ్31, నిజంచెపుతాం:డిండి పట్టణ కేంద్రంలో ని ఈద్గా ఎ ఖాద్రియా లొ ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు రంజాన్ ఘనముగా జరుపుకున్నారు పండితులు నాజోరుల్ హక్ గారు రంజాన్ కి సంబంధించి నమాజ్ చదుపివ్వడముజరిగినది పెద్దలు పిల్లలు ఒకరికి ఒక్కరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండితులు పవిత్ర రంజాన్ మాసము గురించి కృష్తముగా వివరించడముతో సహా ఈ మాసంలో 30 రోజులు ఉపవాసాలు చెయ్యడము అదృతముగా భావించాలని అన్నారు.డిండి పట్టణ మైనారిటీ అధ్యక్షులు షేఖ్ ఉమర్ ఈ రంజాన్ వేడుకలనుకు సంబంధించి మాట్లాడుతూ హిందూ ముస్లింలు కలిసిమెలిసి సోదర భావం సమానత్వం సమైక్యత స్పూర్తిని నింపే విధంగా రంజాన్ వేడుకలలో ఉంటాయని తెలియజేసినరు. ఈ కార్యక్రమములో ఖాద్రీయ మజీద్ ఇమామ్ నజ్రూలుల్ హక్, మైనారిటీ పెద్దలు అబ్దుల్ రజాక్, మైనారిటీ కమిటీ మాజీ అధ్యక్షులు అబ్దుల్ కలీం, పీర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, మొహమ్మద్ రషీద్, మొహమ్మద్ ఖయ్యూమ్, కమిటీ సభ్యులు జవ్వాద్ , సలీం, రహమాన్, నాసిర్,షేఖ్ రహీమ్, మూస,ఇస్మాయిల్, నజీర్, ముజాహిద్ ఖాన్, అయ్యూబ్, రహమతుల్లా, మఖ్బర్, హలీం, మోసీన్, కరీం, గని, మహారాజ్, సీరాజ్, అబ్దుల్ సలాం, చాంద్ పాషా, నిరంజన్,బాబా, అబ్దుల్లా,అబ్దుల్ ఖయ్యూమ్, ముస్లిం మైనారిటీ పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.





# పవిత్ర ఉపాసదీక్షల దినం రంజాన్ పండుగ

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 31 (నిజం చెపుతాం)మాజీ మంత్రి స్వగృహంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో ముస్లిం మతపెద్దలను సోదరులను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్, ఉగాది పండుగలు ఒకేరోజు రావడం శుభసూచకం అని ఇది మతసామరస్యానికి ప్రతీకంగా నిలుస్తుందని అన్నారు.కె.సి.ఆర్ హయాములో ముస్లిం సోదరులకు ప్రత్యేక పథకాలు రంజాన్ తోఫా,షాది ముబారక్,మైనార్టీ సంక్షేమ పథకాలు చేసిన ఘనత కె.సి.ఆర్ ప్రభుత్వానిది అని అన్నారు.మైనార్టీ సంక్షేమ కోసం కృషి చేస్తానని మాజీ మంత్రి అన్నారు.మాజీ మంత్రి తో పాటు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో గట్టు యాదవ్ వాకిటి



శ్రీధర్ పి.రమేష్ గౌడ్, బండారు.కృష్ణ,ఉంగ్లం. తిరుమల్,కంచే రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి, ,నీలం స్వామి ఎండి జోహార్ హుస్సేన్ , సూర్యవంశం గిరి, చిట్యాల రాము ఇమ్రాన్ బిన్ అలీ, సునీల్ వాల్మీకి, భాషా, గులాం ఖాదర్ ఖాన్, ఏకే పాషా ,స్టార్ రహీం



యుగంధర్ రెడ్డి, గాలిగల్ల క్రాంతి , బంగాలే రఘు, గాడుదుల మోహన్ , ఉల్లెం సంతోష్, తోట శ్రీను,ఖాదర్, ముని కుమార్, సాదిక్, ఖలీల్ , యూసుఫ్ , జావిద్ ,సర్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు

**- పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 31 (నిజం చెపుతాం)అల్లా మీకు శాంతి శ్రేయస్సును ప్రసాదించాలని ఈ రంజాన్ కి అందరి జీవితాల్లో కొత్త వెలుగులు వెలగాలని సుఖసంతోషాలు తో మెలగాలని రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈద్గా మసీదు దగ్గర ముస్లిం మైనార్టీ సోదరులకు పట్టణ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు మైనార్టీ సోదరులందరికీ పేరుపేరునా హృదయపూర్వక రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, వాకిటి శ్రీధర్, గంధం పరంజ్యోతి, నీల స్వామి, ఉంగ్లం తిరుమల్ టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులుజోయెబ్ హుస్సేన్, నాగన్న యాదవ్ టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మాధరపల్లి సునీల్ వాల్మీకి, సూర్యవంశం ముని కుమార్ ఏర్పుల తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొని ముస్లిం మైనార్టీ సోదరులను హత్తుకొని శుభాకాంక్షలు తెలియజేశారు



# యాదవులకు గుర్తింపు దక్కే వరకు పోరాడదాం

**- జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్**

జగిత్యాల జిల్లా మార్చి 31(నిజం చెపుతా%శీ%)జనాభా ప్రాతి పదికన యాదవులకు గుర్తింపు ప్రాధాన్యత దక్కే వరకు యాదవులందరం కలిసి కట్టుగా పోరాడదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు..సోమవారం మెట్ పల్లి మండలం చౌలమద్ది గ్రామంలో గ్రామ యాదవ సంఘ సమావేశం నిర్వహించారు..జిల్లా ముఖ్య సలహాదారులు తొట్ల చిన్నయ్య యాదవ్ , తిప్పవేని రవి యాదవ్ , అంకం శంకర్ యాదవ్ ముక్కెర లింబాద్రి యాదవ్ , గంట రాజేశ్వర్ యాదవ్ లతో కలిసి చౌలమద్ది యాదవ సంఘ సభ్యులతో సమావేశంలో పాల్గొని సభ్యత్వ నమోదు,యాదవుల సమస్యల పరిష్కారం,యాదవులకు దక్కాల్సిన హక్కులు సాదించుకోవడం గురించి చర్చించారు..అనంతరం చౌలమద్ది గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 68 మంది సభ్యత్వం తీసుకోగ.. జిల్లా,మండల ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసిదులందించిన జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్.ఈ కార్యక్రమలో,రాచర్ల మల్లయ్య యాదవ్, మెరుగు భూమయ్య యాదవ్, నాగేల్లి గంగారాం యాదవ్, దశరథ్ యాదవ్ నాగేల్లి



సంజీవ్ యాదవ్, కుంభం సాగర్ యాదవ్, వేముల శేఖర్ యాదవ్ తిప్పణవేణి గణేష్ యాదవ్, వేల్పుల అజయ్ యాదవ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశానుసారం**
**- పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 31 (నిజం చెపుతాం) ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్,నేడు రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా కేంద్రంలో గోపాల్పేట్ రోడ్ లో ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపిన వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్.మైనార్టీ సోదరులు నెల రోజులుగా కఠోర దీక్షతో ఉపవాసాలు ఉండి ఈ దీక్షను పూర్తి చేసుకొని నేడు రంజాన్ పండుగ జరుపుకుంటున్న మైనార్టీ సోదరులందరికీ కాంగ్రెస్ పార్టీ తరఫునుండి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తరఫునుంచి మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈరోజు ఉగాది పండుగ మరియు రంజాన్ పండుగ ఒకటే రోజు వచ్చిన సందర్భంగా ఎంతో సంతోషంగా ఉంది కులమతాలకు అతీతంగా ఈ పండగలు జరుపుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనార్టీ సోదరులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రేమ దయ సహనం సంతోషాల కలయికే రంజాన్ మాసం

**- గంధం పరం జ్యోతి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 31 (నిజం చెపుతాం)ముస్లిం సోదరులందరికీ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియజేసిన గంధం పరం జ్యోతి.అల్లా మీకు శాంతి శ్రేయస్సును ప్రసాదించాలని ఈ రంజాన్ కి అందరి జీవితాల్లో కొత్త వెలుగులు వెలగాలని సుఖసంతోషాలు తో మెలగాలని రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో మైనారిటీ సోదరుడు జమీల్ కు



రంజన్ పండగా శుభాకాంక్షలు తెలియజేసిన గంధం పరం జ్యోతి.

## పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్షులు గా గడ్డం రమేష్



చందుర్తి,మార్చ్ 31(నిజం న్యూస్):చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఆదివారం పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా గడ్డం రమేష్, ఉపాధ్యక్షులు గా లగిశెట్టి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా అధ్యక్షులు గడ్డం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలీలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని అన్నారు. పద్మశాలీలు సంఘటితంగా ఉన్నప్పుడు ఏదైనా సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం లో నక్క రమేష్, ముత్యపు రాజు, వేముల నర్సయ్య,బొల్లి రఘు, లగిశెట్టి పెద్ద నర్సయ్య, మార్కండేయ, గడ్డం సత్తయ్య, గడ్డం దేవయ్య, మిట్ట పెల్లి కార్తీక్, మిట్ట పెల్లి మహేష్ పాల్గొన్నారు.

## "ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

### - తొర్రూరు సిఐ గణేష్"

తొర్రూరు మార్చ్ 31(నిజం చెప్పుతాం)(మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మార్చి31 సోమవారం ) హబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రములో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అకాడమీ డైరెక్టర్ యువ కవి పున్నమి వెన్నెల ఫేం సైబర్ యోధుడు శ్రీ చిర్ర సతీష్ ఆధ్వర్యంలో తొర్రూరు సర్కిల్ ఇన్స్ పెక్టర్ గారి కార్యాలయంలో తొర్రూరు సర్కిల్ ఇన్స్ పెక్టర్ శ్రీ గణేష్ గారు సైబర్ నేరాలపై యుద్ధం సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుందాం సైబర్ నేరాల నివారణ కోసం కృషి చేద్దాం అనే వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా తొర్రూరు పోలీస్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గణేష్ మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగిన కొద్ది ( ఆన్ లైన్ మోసాలు ) సైబర్ మోసాలు పెరిగాయి అని ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలనీ ఇప్పుడు సైబర్ మోసాలు దేశానికి సరికొత్త సవాల్ అని సైబర్ మోసాల వల్ల ఎంతో మంది ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని సైబర్ నేరాల అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటిని నివారించడం సాధ్యం అని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయకూడదని అనుమానాస్పద లింక్స్ ఓపెన్ చేయవద్దు అని ఆయన అన్నారు.మహబూబాబాద్ జిల్లా సైబర్ యోధుడు యువ కవి పున్నమి వెన్నెల ఫేం చిర్ర సతీష్ మాట్లాడుతూ ఆన్ లైన్ లో ఎవరిని గుడ్డిగా నమ్మవద్దు అని అపరిచిత వ్యక్తులకి ఆధార్ కార్డు నంబర్,బ్యాంకు ఖాతా వివరాలు,పాన్ కార్డు నంబర్,ఎటిఎం పిన్ నెంబర్ ఎవరికీ తెలుపొద్దు అని సోషల్ మీడియాలో వచ్చే వ్యాపార ప్రకటనలు నమ్మవద్దు అని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలనీ ఆయన తెలిపారు.సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయింది కూడా ఎక్కువగా చదువుకున్న వారే కావడం చాలా బాధాకరం అని సైబర్ నేరాల వల్ల భారత దేశం ఏడాది కి వందల కోట్లు నష్టపోతుంది అని ఈ సైబర్ నేరాల నుండి బయటపడడానికి అవగాహనే సరైన పరిష్కారం అని సైబర్ నేర



రహిత భారత దేశం కోసం అందరూ కృషి చేయాలని చిర్ర సతీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సబ్ ఇన్స్ పెక్టర్ శ్రీ ఉపేందర్ , రాంజీ నాయక్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



చందుర్తి మార్చి 31(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతన వస్త్రాలు ధరించి వేడుకలలో పాల్గొన్నారు. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని ఉత్సాహంగా రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెల రోజుల పాటు పవిత్రంగా ఉండి ఉపవాస దీక్ష విడిచారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు. ముస్లిం సోదరులకు నాయకులు మండల స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎండి అజీమ్, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, చిలక పెంటయ్య, పులి సత్యం గౌడ్, భత్తుల కమలాకర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్..

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

తొర్రూరు మార్చి 31(నిజం చెప్పుతాం)రంజాన్ పర్వదినం లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. రంజాన్ పర్వదినం సందర్భంగా జరిగిన వేడుకల్లో ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ముస్లింలు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.గంగా



జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని పేర్కొన్నారు.ఇస్లాం శాంతి,ప్రేమ, దయాగుణాలను ప్రబోధిస్తుందని తన సందేశంలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలు, కులాలను సమానంగా చూస్తారన్నారు.తెలంగాణలో మైనారిటీలతో పాటు ప్రజలంతా సుఖశాంతులతో జీవిస్తున్నారని, అందరి భద్రతకు, సంక్షేమానికి సీఎం ప్రాధాన్యతనిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, చెవిటి సధాకర్, దేవేందర్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, సురేందర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, బిక్షం గౌడ్, యాకూబ్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, తూనం శ్రావణ్ కుమార్, రమేష్ గౌడ్, ముద్దం మహబూబ్ రెడ్డి, మొగుళ్ల లింగన్న గౌడ్, బాలకృష్ణ, వెలుగు మహేశ్వరి,చిదిరాల రవి, రమేష్ నాయక్, ముస్లిం సోదరులు అలీమ్, జలీల్,చాంద్ పాషా,అమీర్, షాబీర్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్

### -టిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు ఈర్లపల్లీ రాజు

చందుర్తి మార్చి 31(నిజం న్యూస్)సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ ను పెట్టుకున్నారా అని టిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు ఈర్లపల్లి రాజు అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీకి సంబందించిన 400 ఎకరాల భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్ సి యు విద్యార్థులపై విచక్షణ రహితంగా పోలీసు జరిపిన లాటీ చార్జిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు అంటే భయమని ఉగాది పండుగ రోజున విద్యార్థులను అరెస్టు చేయడం అరాచకం అన్నారు. ఉగాది పండుగ రోజున విద్యార్థులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన గిఫ్ట్ అని అన్నారు.




విద్యార్థుల భవిష్యత్తును బలి తీసుకొని 400 ఎకరాలు అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు విద్యార్థుల గలాన్ని అణిచివేయడం ప్రజాస్వామ్యానికి వెన్నుపోటుగా పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కడమే కాంగ్రెస్ విధానమా అని ఆయన ప్రశ్నించారు. యూనివర్సిటీల భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఉగాది పండగ సంబరాలు

చందుర్తి మార్చి 31(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండగ పురస్కరించుకొని, చందుర్తి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పంచాంగ శ్రవణాన్ని పండితుల చేత ఆదివారం నిర్వహించారు. తెలుగువారి తొలి పండుగ ఉగాది విశిష్టత గురించి ఆలయ అర్చకులు ఆయాచితుల పవన్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ విశ్వావసు నామ సంవత్సరంలో ఆయా రాశుల ఆదాయ, వ్యయాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఉగాది పండగ సందర్భంగా చందుర్తి గ్రామానికి చెందిన మణికంఠ కోలాట కళాబృందం వారిచే కోలాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కోలాట కార్యక్రమన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో మహిళలు యువకులు, చిన్నలు పెద్దలు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసెట్టి భాస్కర్, పొన్నాలశ్రీనివాస్ రావు, గొట్ట ప్రభాకర్, పులి సత్యం, మేడిశెట్టి రాజు, బాశెట్టి మొగులయ్య,



తిప్పని శ్రీనివాస్ , మర్రి మల్లేశం, చిలక పెంటయ్య, సిరికొండ, శ్రీనివాస్,మార్త సత్తయ్య, మేడిశెట్టి రాములు, గోపాలస్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ

తలమడుగు మర్చి 31( నిజం చెపుతాం ) : రంజాన్ పండుగ సందర్భంగా తలమడుగు మండలం సుంకిడి ఉమడం గ్రామాలలోని ముస్లిం సోదరులకు ఇంటి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు మండల మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అందరు అన్ని మతాలను గౌరవించాలని అన్ని మతాలు అందరు బాగుండాలి అని చెప్పే సూత్రం అని తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్ మాజీ ఎంపిటిసి వెంకన్న యాదవ్ మాజీ సర్పంచ్ లస్మన్న మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు రఫిక్ చోటే ఖాన్ అక్తర్ భాయ్ సత్తార్ అప్సర్ లతీఫ్ అంజాద్ వాలి మహమ్మద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి,గాజుల సాంబశివ పోతన్న, సళ్ళ దేవన్న నాడిపన్న గుమ్మాల పోచన్న రావుల నారాయణ పాల్గొన్నారు



## తాడువాయి వరకు శబరి భక్తుల పాదయాత్ర

తలమడుగు మర్చి 31( నిజం చెపుతాం ): పల్లీ కే గ్రామం లో గల శబరి మాత భక్తులు తాడువాయి శబరి మాత ఆలయం లో జరిగే శ్రీరామ నవమి ఉత్సవాలలో పాల్గొనేందుకు పల్లీ కే గ్రామం నుండి తాడువాయి వరకు పాదయాత్ర కార్యక్రమన్ని సోమవారం ప్రారంభించారు మొదట పల్లీ కే గ్రామం లో గల శబరి మాత ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు భజన సంకీర్తనలతో ఊరి నుండి పయనం అయ్యారు భక్తులు. రామ శబరి సంకీర్తనలతో అంగరంగ వైభావంగా రామనవమి వేడుకలు తాడువాయి లో జరగడం జరుగుతుందని అందువల్లే భక్తులు అందరం కలసి అక్కిడికి వెళ్లడం జరుగుతుందని భక్తులు తెలిపారు జై శ్రీరామ జై శబరి మాత అంటూ భక్తులు తమ పాదయాత్ర ను మొదలు పెట్టారు. ఈ కార్యక్రమం లో



శబరి మాత భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

## డీ ఎస్పీ ఉద్యోగానికి ఎంపికైన ఎస్ఐని సన్మానించిన సామాజిక సేవకులు సత్యరాజ్ ఉపారపు

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి మర్చి 31(నిజం చెపుతాం ): ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాల్లో ప్రతిభ కనబర్చి డీ ఎస్పీ గా ఎంపికైన గుడిహత్నూర్ ఎస్సై కర%శీ%డే మహేందర్ ను సామజిక సేవకులు రత్న సాన్వి వెల్ఫేర్ సోసైటీ వ్యవస్థాపకులు సత్యరాజ్ ఉపారపు సోమవారం ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపి అంబేద్కర్ ఫొటో బహుకరించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సత్యరాజ్ మాట్లాడుతు పట్టుదల, ఏకాగ్రతే వారధిగా ఉద్యోగ వేట సాగించి లక్ష్యాన్ని సాధించిన ఎస్సై గారి స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని పట్టు వదలని ప్రయత్నం తోనే గెలుపు దరి చేరుతుందని నిరుపించారాని అన్నారు.2017 లో ఎస్జిటి ఉపాధ్యాయుడి నుండి నేడు ఉన్నత లక్ష్యం తో డీఎస్పీ వరకు చేరుకోవడం సంతోష కరమని అన్నారు. ఈ




సందర్బంగా గ్రూప్ 1 ప్రిపేరేషన్లో తమ అనుభవాలను ఎస్సై గారు పంచుకున్నారు.ఎస్సై ని కలిసిన వారిలో అమరేశ్వర్, సతీష్, రాహుల్, గణేష్, అశోక్,ఓం కుమార్, చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు

## వక్ఫ్ బోర్డు బిల్ కు వ్యతిరేకం గా నిరసన

తలమడుగు మర్చి 31( నిజం చెపుతాం ): రంజాన్ పండుగ ను పురస్కరించుకొని ఒకరికొకరు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అలాగే దేవాపూర్ లోని ముస్లిం యువత మరియు మత పెద్దలు వక్ఫ్ బోర్డు బిల్ కి వ్యతిరేకం బ్లాక్ బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారు వారు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు అనేది రాజ్యాంగ విరుద్ధంగా జరుగుతున్నటువంటి బిల్ అని ఇది యావత్ ముస్లిం సమాజానికి వ్యతిరేకం గా జరుగుతుంది అని ఇది ముమ్మాటికీ ఒక్క రకంగా ముస్లిం ల అణచివేత గా మేము భావిస్తున్నాం అని తెలిపారు ఇప్పటి అయినా వక్ఫ్ బోర్డు బిల్ ను వెనక్కి తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో



దేవాపూర్ మత పెద్దలు మౌలానా యువత పాల్గొనడం జరిగింది

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# డా. కొప్పుల విజయ్ కుమార్ కు దక్కిన అరుదైన జీవిత సాఫల్య పురస్కారం

సోమవారం మార్చి 31( నిజం చెపుతాం న్యూస్ ) కడప జిల్లా వాసి ప్రముఖ న్యాయవాది, మరియు సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ కు శ్రమకు తగ్గ ఫలితం దక్కింది. శనివారం తమిళనాడు లోని హెూసూర్ లో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డా. కరాటే ఏపీ శ్రీనాథ్, ఆంధ్రప్రదేశ్ మాజీ విశ్రాంత న్యాయమూర్తి డా. జె. హరిదాస్, శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య స్వామీజీ, డా. ఎస్. గుణశేఖరన్, డా. డి. దైవ సిగమణి, డా. రవిచంద్రన్ స్వామీజీ, డా. అరుణ్ చిన్న దురై చేతుల మీదుగా ఎంతో ప్రతిష్టాత్మకమైనా, అరుదైన గౌరవ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ తాను ఎన్నో కష్టాలు పడి ఉన్నత చదువులు చదివి అనేక రంగాల్లో సేవలు అందించి, ఆర్థిక శాస్త్ర విభాగంలో అధ్యాపకులుగా విధులు నిర్వహించి, ప్రముఖ న్యాయవాదిగా ప్రస్తు " లైఫ్ టైం అచీవ్మెంట్ ఫర్ పబ్లిక్ అండ్ లీగల్ సర్వీస్" అనే అంశం పైన



నేడు ఇంతటి గొప్ప పురస్కారం రావడం చాలా అనందంగా ఉ ఉదన్నారు. నాకు ఈ అవకాశం రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు అని అన్నారు.

# రాష్ట్రం లోని ముస్లిం సోదరి సోదరిమనులకు "రామదన్ కరీం ముబారక్"

శేరిలింగంపల్లి, మార్చి 31 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – రాష్ట్రం లోని ముస్లిం సోదరి సోదరిమనులకు "రామదన్ కరీం ముబారక్" తెలిపిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల డోయిన్స్ టౌన్షిప్ లో రంజాన్ పండుగను పురస్కరించుకొని కొండపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా వారి స్వగృహంకు వెళ్లి "రంజాన్ ఈద్ ముబారక్" శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పవిత్ర రంజాన్ పర్వదినాన్ని శాంతి, పరస్పర సహకారం, ఐక్యమత్యంతో జరుపుకోవాలని అన్నారు. ఆ అల్లా అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మల్లేష్ గౌడ్, శ్రీశైలం, రాజు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలి: సంతోష్ గౌడ్...



గండిపేట్, మార్చి 31 (నిజం చెపుతాం): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి సంబంధించిన అర్హతలు, వయోపరిమితి, వార్షిక ఆదాయ పరిమితి, యూనిట్లకు అందించే రాయితీలు, దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ వంటి వివరాలను ప్రభుత్వం విడుదల చేసినందున, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు ప్రక్రియను ఏప్రిల్ 6 నుంచి మే 20 వరకు 45 రోజులపాటు మండల స్థాయిలో దరఖాస్తులను పరిశీలిస్తారని తెలిపారు. అర్హతను పరిశీలన అనంతరం ఎంపికైన దరఖాస్తులను జిల్లా స్థాయికి పంపిస్తారని పేర్కొన్నారు. మే 21న నుంచి 31 వరకు జిల్లా స్థాయిలో పరిశీలన కొనసాగుతుందన్నారు. అనంతరం ఎంపికైన లబ్ధిదారుల జాబితాను జిల్లా ఇన్చార్జిమంత్రికి సమర్పిస్తారన్నారు. మంత్రి ఆమోదం అనంతరం లబ్ధిదారులను ఖరారు చేసి తెలంగాణ ఆవిర్భావ వారోత్సవాల్లో జూన్ రెండు నుంచి 9వ తేదీన మంజూరు పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఈ పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ పిలుపునిచ్చారు.

# మాడ్గుల మండలంలో ఘనంగా రంజాన్





మాడ్గుల మార్చి 31 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్,పాత బ్రాహ్మణపల్లి,గిరికొత్తపల్లి ఆర్కపల్లి,అవురుపల్లి,నాగిళ్ళ, అప్పారెడ్డిపల్లి,పిరోజ్ నగర్,దిల్ వార్ ఖాన్ పల్లి,వీటితో పాటు తదితర గ్రామాలలో రంజాన్ పర్వదినాన్ని పునస్కరించుకొని ఆయా గ్రామాలలోని ఈద్గాలలో ముస్లిం కుల పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.బ్రాహ్మణపల్లిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా నివాసంలో రంజాన్ పర్వదినాన్ని పునస్కరించుకొని ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని అతిథ్యాన్ని స్వీకరించి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ డాక్టర్ ఖాసిం, కరీం,మదర్,మైనో దిన్, కాజా, కాశీం,రుక్ముద్దీన్,జాంగిర్, అన్వర్,యాకూబ్,మాడ్గుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ బాబా,ఆర్ఎంపీ డాక్టర్ వాహబ్, రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు హుస్సేన్ ఆయా గ్రామాలలోని ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగాది సందర్భంగా జగదీశ్వరగౌడ్ ను కలసిన యలమంచి ఉదయ్ కిరణ్, టీం సభ్యులు

శేరిలింగంపల్లి, మార్చి 31 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – విశ్వావసు నమః సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ యువనేత, మియాపూర్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ తన బృందంతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ను నల్లగండ్ల లోని ఆయన నివాసం లో కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు శరత్, వినోద్, వంశీ, కామినేని వాసు, ప్రవీణ్, నాగసాయి, సింహాచలం, చారి, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.



# అత్యాచారయత్నం కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు పై సుప్రీంకోర్టు స్టే

**- బాధితురాలి తరపున వాదించనున్న జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్**

**- ఎయిడ్ ఎన్జీవో డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మార్చి 31 నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీ11 ఏళ్ల బాలిక వక్షోజాలను పట్టుకోవడం ఆమె పైజామా దారాన్ని చినగ గొట్టడం మరియు ఆమెను కల్వర్టు కిందకు లాగడం అత్యాచార ప్రయత్నం కాదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పుపై భారత సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. ఈ నిర్ణయం పిల్లల హక్కుల పరిరక్షణకు ఒక ముఖ్యమైన అడుగుగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు అభివర్ణించారు అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ దాఖలు చేసిన ప్రత్యేక లీవ్ పిటిషన్ను సుప్రీంకోర్టు అంగీకరించింది మరియు బాధితురాలికి ప్రాతినిధ్యం వహించడానికి అనుమతి ఇచ్చింది అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ పిల్లల రక్షణ మరియు హక్కుల కోసం 416 జిల్లాల్లో 250 కి పైగా ఎన్జీవోల నెట్వర్క్ తో కలిసి పోరాడుతోంది యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మరియు సూర్యాపేట జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తుందని దేశంలో ఒక్క ఆడబిడ్డ కూడా అన్యాయానికి గురి కాకూడదని అలాంటి వారికి ఈ అలయన్స్ అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు పిల్లల హక్కుల పట్ల సర్వోన్నత న్యాయస్థానం ఎంత సున్నితంగా వ్యవహరిస్తుందో ఈ కేసు విషయంలో జోక్యం చేసుకోవడం ద్వారా మనకు అర్థమవుతుందని అలయన్స్ పిల్లల కోసం న్యాయపరమైన హక్కుల కోసం పోరాడుతుందని బాల్యవివాహాలు మరియు బాలలపై లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ వంటి నేరాలను నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు అలహాబాద్ హైకోర్టు నిర్ణయం పై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు వారు ఈ తీర్పు షాకింగ్ మరియు అసమర్థమైనది అని తీవ్రంగా వ్యాఖ్యానించిందని తెలిపారు ఈ కేసులో ముఖ్య విషయాలను ఆయన తెలియజేస్తూ ఈ తీర్పులో చేసిన కొన్ని పరిశీలనలు ముఖ్యంగా 21 24 మరియు 26 పేరాలలో తీర్పు పూర్తిగా సున్నితత్వం లేకపోవడాన్ని గుర్తించారని దాదాపు నాలుగు నెలల చర్చల తర్వాత ఇచ్చిన ఈ తీర్పు చట్ట విరుద్ధంగా అమానవీయంగా ఉందని ధర్మాసనం పేర్కొందని తెలిపారు మూడున్నర సంవత్సరాలకు పైగా ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయబడలేదని మరియు అధికారిక దర్యాప్తు ప్రారంభించకుండా మూడు సంవత్సరాలకు పైగా కాలయాపన జరిగిందని తెలిపారు . పేద మరియు దుర్బలమైన బాల బాధితురాలికి ఈ సుదీర్ఘ నిష్క్రియాత్మకమైన , తీవ్రమైన అన్యాయం జరిగిందని గౌరవ బద్దంగా న్యాయస్థానం గుర్తించిందని తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ ఈ నేరాన్ని అత్యాచార ప్రయత్నంగా పరిగణించి నిందితులకు ఫోక్సో చట్టంలోని సెక్షన్ 376 తో కలిపి సెక్షన్ 18 కింద విచారణ కొరకు కోర్టు సమన్లు జారీ చేసింది అయితే బాలిక రొమ్ములను పట్టుకొని బలవంతంగా కల్వర్టు కిందకు లాగడం దారిన వెళ్లేవారు వచ్చినప్పుడు పారిపోవడం సెక్షన్ 376/51 ఐపిసి కింద అత్యాచారం చేయడానికి ప్రయత్నించడం లేదా ఫోక్సో చట్టంలోని సెక్షన్ 376 ఐపిసి కింద అత్యాచారం సెక్షన్ 18 తో కలిపి నేరంగా నిర్ధారించడం సరిపోదని అలహాబాద్ హైకోర్టు అభిప్రాయపడింది తత్ఫలితంగా ఈ అభియోగాన్ని ఫోక్సో చట్టంలోని సెక్షన్ 351 (బి)ఐ పి సి సెక్షన్ 9/10 తో కలిపి సవరించారు సుప్రీంకోర్టు భారతీయ యూనియన్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మరియు కేసులో పాల్గొన్న అన్ని పార్టీలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ బాధితురాలి గౌరవం మరియు హక్కులు కాపాడబడతాయని సుప్రీంకోర్టుపై తమకు న్యాయం ఉందని చట్టపరమైన చర్యలకు ఇప్పుడు నాయకత్వం వహిస్తుందని పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు తెలిపారు బాలల సమస్యలను గుర్తిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డయల్ 100 లేదా 18001027222 కి ఫోన్ చేసి తెలిపి బాలల హక్కుల రక్షణలో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# జ్యోతిరావు పూలే జయంతికి రావాలని కేంద్ర మంత్రుల కు ఆహ్వానం...





గండిపేట్, మార్చి 31 (నిజం చెపుతాం): ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా బీ.సీ. కులాల ఐక్యా వేదిక కార్వాన్ నూతన కమిటీ సభ్యులతొ కలిసి సోమవారం కేంద్ర మంత్రులు జీ. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కలిసి జయంతి కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవర వంశీ, అనిల్, పంబీ శ్రీనివాస్, నర్సింగ్, వెంకటేశ్ తోపాటు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి





కరకగూడెం మార్చి 30 ( నిజం న్యూస్ ): మండల పరిధిలోని కౌలూరు అటవీ ప్రాంతంలో అక్రమ గుడుంబా తయారీ స్థావరాలపై ఆదివారం కరకగూడెం ఎస్ఐ రాజేందర్ తన సిబ్బందితో కలిసి గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుంబాను ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకొని, పట్టుబడిన 3000 లీటర్ల గుడుంబాను నేలమట్టం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ%ా% ప్రభుత్వ నిషేధిత నాటు సారా తయారు చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అని, గుడుంబా తాగడం అనేది ఆరోగ్యానికి చాలా హానికరమన్నారు.కానీ కొంతమంది ప్రభుత్వం పాలసీకి వ్యతిరేకంగా డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో రహస్యంగా ఇండ్లు, పంట పొలాల వద్ద, అటవీ ప్రాంతాల్లో విచ్చలవిడిగా కలుషిత నాటుసారా తయారు చేస్తున్నారన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, త్వరలో వారిని కూడా పట్టుకొని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రంజాన్ పండగపూట విషాదం.. తండ్రి, కొడుకు మృతి

**- ఈ వార్తతో గ్రామంలో విషాద ఛాయలు**

**- హృదయ విధారంగా రోధిస్తున్న బంధువులు,**

**- మృత్యువు కౌగిలిగా మారిన ఊరు చెరువు**



బోనకల్, మార్చి 31. నిజం చెపుతాం:మండల పరిధిలోఆళ్లపాడు గ్రామంలో రంజాన్ పండగ రోజున విషాద ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే స్థానికులు తెలిపిన ప్రకారం గ్రామంలోని ఉరుచెరువులోకి గేదెల కోసం దిగి కాలుజారి పడి నీటిలో మునగగా తండ్రిని కాపాడబోయి, తనయుడు దిగి ఇద్దరికీ ఈత రాకపోగా తండ్రి–కొడుకు ప్రమాదవశాత్తు మృతి చెందారు. తండ్రి పఠాన్ యూసుఫ్ ఖాన్(65) కుమారుడు పఠాన్ కరిముల్లా ఖాన్(38). పండుగ రోజే ఈ ఘటన చోటు చేసుకోవడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. బోనకల్ ఎస్సై కడగండ్ల మధుబాబు ప్రమాద స్థలానికి చేరుకొని పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,

# తుంగతుర్తి లో ఘనంగా రంజాన్ వేడుకలు



తుంగతుర్తి మార్చి 31 నిజం చెపుతాంతుంగతుర్తి మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం మత పెద్దలను, ముస్లిం సోదరులను కలిసి నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో గడపడం చాలా సంతృప్తినిచ్చింది, హిందూ ముస్లింలు కలసి మెలసి సోదరా భావం సమానత్వం సమైక్యత స్ఫూర్తిని నింపే విధంగా ఉండాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. అనంతరం సొసైటీ డైరెక్టర్ మజీద్ ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,మత గురువు మౌలానా,మైనారిటీ మండల అధ్యక్షులు జాన్ సార్, లాలు, జాన్, , మౌలానా అబ్దుల్ అహద్, దస్తగిరి, జానీ బాషా, ఉస్మాన్, అటల్ పీరా, షబ్బీర్, అబ్దుల్, హమీద్, ముస్తఫా, కరీం, అక్రమ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు,యూత్ కాంగ్రెస్ అశోక్ యాదవ్, నాయకులు మాచర్ల అనిల్, పెద్ద బోయిన అజయ్, కొండరాజు,ప్రవీణ్ రెడ్డి, అనోక్, కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, వంశీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య



హుజూర్ నగర్ మార్చి 31 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను స్థానిక ఎస్ఐ ముత్తయ్య పరిశీలించి మాట్లాడారు. ముస్లిం సోదర సోదరీమణులకు పోలీస్ శాఖ తరపున ఎస్ఐ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లీం సోదరులంతా తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల నడుమ రంజాన్ జరుపుకోవాలని అన్నారు. రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలను కలగాలని ఎస్ఐ ఆకాంక్షించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామనిప్రజలందరూ సోదర భావంతో తమ పండుగలను శాంతి యుతంగా జరుపుకోవాలని ముత్తయ్య సూచించారు. ఆయన వెంట ఎఎస్ఐ రమేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# కోదాడలో ఘనంగా రంజాన్ వేడుకలు



కోదాడ, మార్చి 31 (నిజం చెపుతాం) కోదాడలో రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు కాంగ్రెస్ పార్టీ పట్టణ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్.కె అలీ భాయ్ నివాసంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు వారి కుటుంబానికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆవుదొడ్డి ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



జనగాం జిల్లా మార్చ్ 31( నిజాం చెపుత్తం):తెలుగుదేశం పార్టీ నాయకులు జేరిపోతుల కుమార్ ఆధ్వర్యంలో జనగాం జిల్లా కేంద్రంలో సిద్దిపేటలో ఉన్న ఈద్గా వద్ద జిల్లా మైనార్టీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి మైనార్టీలకు విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీ.

తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభం వస్తుందని టిడిపికి పూర్తిస్థాయి మద్దతు ఇస్తామని ఏం డి కలీం ఎమ్ డి ఇక్బాల్ ఎమ్ డి సిరాజ్ తెలియజేసినారు

కార్యక్రమంలో బైరి బాబు

చీకట్ల నవీన్ సౌమిత్రి.శ్రీనివాస్ తాటికాయల కొమురయ్య అంకెర్ల ప్రవీణ్ పాల్గొన్నరు

# చించాపట్నం రజనీ కాంత్ ఆచార్యకు తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక వారి 2025 విశ్వావసు ఉగాది పురస్కారం ప్రదానం

కోదాడ రూరల్ న్యూస్ చిలుకూరు, మార్చి 31 ( నిజం చెపుతాం )తెలంగాణా రాష్ట్రము, హైదరాబాద్ కు చెందిన తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక వారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, పాండిచ్చేరి, యానాం రాష్ట్రాలలో ఉన్న తెలుగు కవులను, వారు తెలుగు భాషా వికాసానికి చేస్తున్న విశేష కృషిని గుర్తించి, వీరికి విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారం ప్రదానం చేస్తున్న సందర్భంగా,మన కోదాడ కు చెందిన కవి, రచయిత, సాహిత్యాభిలాషి , చిలుకూరు దేవాలయం అర్చకులు, సాహితీ బంధువు, చించాపట్నం. రజనీ కాంత్ ఆచార్య కు లిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సాహితీ పురస్కారాన్ని, ఉగాది పండుగ నాడు అనగా ది.30/03/2025, ఆదివారం నాడు అంతర్జాలం వేదికగా జరిగిన కార్యక్రమంలో వీరికి ఉగాది పురస్కారం ప్రధానం అందజేశారు . ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ డా. పీ. ఆర్. యస్. యస్. యన్. మూర్తి మాట్లాడుతూ వృత్తిపరంగా చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో అర్చకులు గా తన వృత్తి ధర్మాన్ని శ్రీ రాముని దివ్య సన్నిధిలో విధులు నిర్వర్తిస్తూ, ప్రవృత్తి గా గత 20 సంవత్సరాల నుండి తెలుగు, సంస్కృతం అధ్యాపకులు గా , మరియు కవి, రచయిత గా వివిధ సాహితీ , సాహిత్య కళలు ఆధ్యాత్మిక సేవలు, అందజేస్తూ, వివిధ ప్రక్రియల్లో తన కవితలో తో రచనలు చేస్తూ, సామాజిక చైతన్యవంతమైన విషయాలు పై వచన కవిత్వం, పాటలు రూపంలో రచనలు చేస్తూ, తన జీవన ప్రయాణాన్ని కొనసాగిస్తూ, తన తండ్రి ద్వారా వచ్చిన వారసత్వంగా, పరోక్షంగా తెలుగు భాషా వికాసానికి గుర్తింపు తెస్తూ, సాహిత్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న సందర్భంగా గుర్తించి అభినందిస్తూ, ఈ సంవత్సరం 2025 తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ద్వారా శ్రీ విశ్వావసు ఉగాది పురస్కారాన్ని అంతర్జాలంలో (ఆన్లైన్) చరవాణి వేదికగా ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఆ సంస్థ చైర్మన్ డా. యం. నారాయణరావు, సంస్థ కార్యనిర్వాహక ప్రముఖులు డాక్టర్ కిలపర్తి దాలినాయుడు, డాక్టర్ మీసాల చిన్న గౌరి నాయుడు, శ్రీమతి డాక్టర్ .బి. హెచ్. వి. రమాదేవి మరియు శ్రీమతి పీ. నవనీత రవీందర్ ల సంతకాలతో కూడిన పురస్కార పత్రం, ధ్రువీకరణ జ్ఞాపిక ను అందచేసి, కవి, రచయిత, సాహిత్యాభిలాషి, సాహితీ సేవా రత్న, ఉత్తమ అర్చక రత్న, బిరుదాంకితుడు అర్చకులు అయిన చించాపట్నం రజనీకాంత్ ఆచార్య ను అభినందించారు.




# 30 ఏళ్ల తరువాత... వెంపటి పాఠశాల చెంతకు

తుంగతుర్తి, మార్చి 31 నిజం చెపుతాంమనకు తెలిసిన వ్యక్తే కొద్ది రోజుల తర్వాత కనిపిస్తేనే ఎంతో ఆనందంగా పలకరించి మాట్లాడుతాం.. అదే 10 సంవత్సరాలు కలిసి చదువుకొని ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం, కొందరు.. పెళ్లిళ్ల చేసుకొని మరికొందరు ఎవరి గమ్యంలో వారు వెళ్లి మళ్లీ 30 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలిసిన వారి ఫీలింగ్స్ ఎలా ఉంటాయో చెప్పనక్కర్లేదు. ఆత్మీయ సమ్మేళనంతో అందరూ ఒక్క చోట కలిస్తే ఇక ఆ ఆనందానికి అవధులుండవు.. ఆ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ముప్పై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి లో సోమవారం 1990- 91 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ కలయిక కు ప్రాథమిక పాఠశాల వేదికైయింది.ప్రతి ఒక్కరి



జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకం. ఆట పాటలు, చిల్లర పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమే. అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది చిన్ననాడు మనతో చదువుకున్న దోస్తులు.. వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివి.. పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ ఏళ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో.. అలానే ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు.. చేసే అల్లరి.. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు.. వారితో కలిసి ఆడిన ఆటలు.. చిన్న చిన్న గ్యాంగ్లు.. అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ముప్పై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు.

# నిందితులు ఎవరైనా వదిలేది లేదు. నిందితులు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారైనా రాజకీయం చేయదలచుకోలేదు.

**- జిల్లా ఎస్పీతోను ఈ సంఘటనపై మాట్లాడాను.**

**బాధిత యువతికి న్యాయం చేస్తాం అండగా ఉంటాం.**

**- ఊర్కొండ సామూహిక అత్యాచార ఘటనపై అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ.**

జడ్చర్ల, మార్చి 31, నిజం చెప్పుతాంఊర్కొండ మండలంలోని పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో జరిగిన సామూహిక అత్యాచార సంఘటనలో నిందితులు ఎవరైనా వదిలేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని కోరానని వెల్లడించారు.ఊర్కొండలోని ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఆరుగురు యువకులు ఒక వివాహిత యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే సోమవారం జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తో ఫోన్లో మాట్లాడిన అనిరుద్ రెడ్డి పవిత్ర ప్రదేశంలో ఈ దురాగతానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అత్యాచారానికి పాల్పడిన వారు బిఆర్ఎస్ పార్టీకి



చెందిన వారని తన దృష్టికి వచ్చిందని అయితే ఈ సంఘటనకు పాల్పడింది ఎవరైనాప్పటికీ తాను రాజకీయాలు చేయదలుచుకోలేదని బాధిత యువతికి న్యాయం చేయాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. ఈ సంఘటనలో బాధిత యువతికి అండగా ఉంటానని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సంఘటన నేపథ్యంలోని ఊర్కొండ పోలీసులతో కూడా మాట్లాడి ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి రాత్రి పూట బస చేసే భక్తులకు రక్షణ కల్పించాలని కోరారు. గ్రామంలోనీ యువతులు కూడా జరిగిన సంఘటన పట్ల భయాందోళనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కూడా అనిరుధ్ రెడ్డి ఆదేశించారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చు 31 (నిజం చెబుతాం) రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ పవిత్రతకు ,త్యాగానికి చిహ్నమని అన్నారు. సేవా దృక్పథాన్ని, సోదర భావాన్ని, మత సామరస్యాన్ని చాటి చెప్పే రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు సంతోషం గా నిర్వహించుకోవాలని కోరారు

నెల రోజులు కఠిన దీక్షలు పూర్తి చేసుకుని రంజాన్ పండుగ చేసుకుకోవడం,శాంతి మార్గం, పేదవారికి సాయం చేయడం అల్లా మనకి చూపిన మార్గం,క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే పవిత్ర 'రంజాన్ మాసం'. ఈ పుణ్యమాసంలో అత్యంత నిష్టగా ఉపవాస దీక్షను ముగించుకుని, ఈ రోజు ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులందరికీ ఈద్ ముబారక్ తెలియజేస్తూ. ఈ రంజాన్ శుభాలను, ఆనందాలను పంచివ్వాలని. మీకు, భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను,అష్టైశ్వర్యాలను, సుఖసంతోషాలను, ఆనంద ఐశ్వర్యాలను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాను.

# ఉచిత అంబలి వితరణ కేంద్రాన్ని ప్రారంభించిన టిఆర్ఎస్ నాయకులు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 31 (నిజం చెబుతాం నాచారం ప్రధాన రహదారి మహంకాళి ఆలయం ఎదురుగా దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి వితరణ కేంద్రాన్ని సోమవారం టిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో పేదల ఆకలి దాహం తీర్చేందుకు అంబలి కేంద్రం దోహదపడుతుందన్నారు. బాటసారుల దాహం ఆకలి తీర్చాలన్నా ట్రస్టు లక్ష్యం మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఏ రంగంలో నైనా సేవ చేయడం ద్వారానే సంతోషం కలుగుతుందన్నారు. తమ వంతు సామాజిక బాధ్యతగా దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అంబలి వితరణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ చైర్మన్ శరత్ బాబు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి 3500-4000 మందికి 60 రోజులపాటు అంబలి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ నాగ కిషోర్ , అధ్యక్షుడు అరవింద్ ,ప్రధాన కార్యదర్శి రామ్ రాజ్, కోశాధికారి జె.నరసింహారావు ట్రస్టు ప్రతినిధులు సంతోష్ అరవింద్, హెూప్ సన్, అభిరామ్ , భరత్ నేతలు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని చీరలు పంపిణీ చేసిన మదర్ వలి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 31 ( నిజం చెబుతాం )రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఉప్పల్లోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వర్గీయ బుడే సాహెబ్ తనయుడు (మున్నా) మదార్ వలి నివాసం వద్ద పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి, సల్ల రాజిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు బజార్ మురళి గౌడ్, వినోద్ ముదిరాజ్ లు మదర్ వలి కుటుంబ సభ్యులతో కలిసి పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఉపవాసం ఉండి ప్రార్థన చేస్తూ, అత్యంత భక్తితో చేసుకునే పండుగ రంజాన్ అని, ఈ సందర్భంగా ఆయన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పేదలకు చీరలు పంపిణీ చేసి ,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని వారు అభినందించారు.

# రంజాన్ వేడుకల్లో కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చ్ 31 (నిజం చెబుతాం) రంజాన్ పండగ సందర్భంగా , హబ్సిగూడ రామంతాపూర్ ,ఉప్పల్ డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తౌఫిక్ ,జావీద్ ,పీరంభి ,అసిఫ్ ఇంటికి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి, వారి కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ పండుగను జరుపుకున్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ ఆసుపత్రుల ధన దాహం

**- ఏనుగు సుదర్శన్ రెడ్డి.**

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్మార్చ్ 31(నిజం చెబుతాం)మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం అవుశాపూర్ కు చెందిన సందీప్ గౌడ్ అనే 35 సంవత్సరాల యువకుడు కడుపునొప్పితో బాధపడుతూ ఉప్పల్ లోని సిటీ న్యూరో హాస్పిటల్ కు వెళితే బాధితుడికి సరైన అవగాహన కల్పించకుండా న్యూరో హాస్పిటల్ లో డబ్బులకు కక్కుర్తి పడి వైద్యం చేస్తున్నట్టు నటించడం వల్ల ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజంలో కార్పొరేట్ వైద్యం పేరుతో చేస్తున్న ఈ దోపిడీని ప్రభుత్వాలు అరికట్టకపోతే ఈ విధమైన నిర్లక్ష్యాలకు సామాన్యులు సమిధలు అవ్వడం కాయం అని,ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన అన్నారు.



# జిల్లా అన్ని రంగాల్లో పురోగమించాలి





**- జిల్లా కలెక్టర్ షాన్ మోహన్**
**- ఘనంగా ఉగాది వేడుకలు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మార్చి 30:-విశ్వావసు నామ నూతన సంవత్సరంలో కాకినాడ జిల్లా అన్ని రంగాలలో పురోగమించి అందరి జీవితాలలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఆదివారం స్థానిక సూర్యకళా మందిరం ఆడిటోరియంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, విశిష్ట అతిధులుగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ బిందుమాధవ్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు, కుడా చైర్మెన్ తుమ్మల రామస్వామి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. సన్నాయి విద్వాంసులు ఎన్ సత్తిబాబు, పసుపులేటి లోవ చిట్టిబాబు బృందం నాదస్వర ఆలాపన అనంతరం వేద పండితులు కె సూర్య శర్మ అవధాని, కె చంద్రశేఖర శాస్త్రి, బి వరప్రసాద శర్మ, కె ఆంజనేయ శాస్త్రి, పి శ్రీనివాస శర్మ వేదగానం చేసి అతిధులను, ఆహూతులకు మహదాశీర్వచనం పలికారు. పంచాంగకర్త సరిపెల్ల వేంకట శ్రీ రామచంద్రమూర్తి ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించి విశ్వావసు సంవత్సరంలో నవనాయక ఫలాలు, రాశి ఫలాలు, దేశ కాలమాన పరిస్థితులు, వర్షాలు, పాడిపంటల భవిష్య సూచనలు వివరించారు. వేడుకలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో వైష్ణవి ఆరభి కూచిపూడి నృత్యం, మల్లికార్జున బృందం భరత నాట్యం, ఎస్ అజయ్, టి ఆనంద్ బృందం సంగీత విభావరి, ఫ్లూట్ కళాకారుడు చందు వేణుగాన రవళి సభికులను అలరించాయి.

# ఉరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర వివాహితపై గ్యాంగ్ రేప్ కలకలం





ఊర్కొండ న్యూస్ 31 నిజం చెబుదాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామం లోని అంజనేయ స్వామిదేవాలయం దగ్గర వివాహితపై 8 మంది గ్యాంగ్ రేప్ కలకలం లేపింది. ఈ విషయంపై నాగర్ కర్నూల్ గైడ్ వైభవ్ రంగనాథ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉరుకొండ పేట దేవాలయం దగ్గర గ్యాంగ్ రేప్ జరిగిందని కేసు నమోదు అయిందని స్థానిక పోలీస్ స్టేషన్ సీఐ నాగార్జున తో అటుగా ఈరోజు ఊరుకొండ పేట దేవాలయం విజిట్ చేయడానికి అదనపు ఎస్పీ సిహెచ్ రాజేశ్వర్ తో కలసి రావడం జరిగిందని ఫిర్యాదు పై విచారణ చేపట్టామని ఏడుగురు నుంచి 8 మంది వరకు ఉరుకొండ పేట దేవాలయం దగ్గరకు వచ్చి వివాహితపై దాడి చేసి గ్యాంగ్ రేప్ చేయడం జరిగిందని ఆమె దగ్గర ఉన్న జువెలరీ ఐటమ్ పుస్తెలతాడు హెయిర్ రింగ్స్. దొంగతనం చేశారని కంప్లైంట్ ఉందని పూర్తి విచారణ చేపట్టామని ఇప్పటివరకు అనుమానం ప్రకారం ఏడు మంది వరకు ఉన్నారని విచారణ ముమ్మరం చేసి ఇంకా ఎవరెవరు ఉన్నారో తెలియజేస్తామని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని గ్యాంగ్ రేప్ చేసిన వ్యక్తులు గతంలో ఈ విధంగా ఇంకా ఈలాంటి క్రైమ్ లు ఇంకా ఏమైనా చేశారో విచారిస్తామని నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాల్ మీడియాకు తెలియజేశారు

# గాదె మధుసూదన రెడ్డి ని దృశ్యాలువాతో సత్కరించిన... వైసిపి ఐటి విభాగం అధ్యక్షుడు కృష్ణారెడ్డి

(నిజం చెపుతా ం)వైసిపిపర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర కార్యదర్శి వర్యులు గాదె మధుసూదన రెడ్డిని దృశ్యాలువాతో సన్మానించిన బాపట్ల జిల్లా ఐటివిభాగం అధ్యక్షుడు గూడా వెంకటకృష్ణారెడ్డి,తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇప్పించినందుకు గాను మధుసూదన రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు మధుసూదన రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మన ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకొనుటకు ప్రతి కార్యకర్త సైనికునిలా పాటుపడాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో నూతలపాడు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

మచిలీపట్నం,మార్చి31,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.ఉగాది పండుగ పురస్కరించుకొని పట్టణంలోని ఎస్టీ కాలనీలో ఉన్న నిరుపేదలకు భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చలమ చర్ల పద్మరాజు ఆహార పొట్లాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్టీ లలో 95 శాతం మంది కడు పేదరికంలో వున్నారని తెలిపారు.ప్రభుత్వాలు మారినా వీరి బ్రతుకులు మాత్రం మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.పండుగ రోజుల్లో కూడా వీరు పస్తులుంటారని,వీరిని మనం పట్టించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.



# పలు నివాసాలకు వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 31 (నిజం చెబుతాం)చర్లపల్లి డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పలు నివాసాలకు వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నెలరోజుల భక్తి, శ్రద్ధలతో కఠోర ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకుంటున్న ఉప్పల్ నియోజకవర్గ ముస్లిం సోదరసోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.రంజాన్ ఉపవాస దీక్షలు మనలో క్రమశిక్షణ, దాతృత్వం, ఐక్యతను పెంపొందిస్తాయి. తెలంగాణ భూమి మత సామరస్యానికి మార్గదర్శిగా నిలుస్తోంది. ప్రేమ, శాంతి, సామరస్యంతో ఈ పండుగను కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోగంగా మాజీ సైనికుల రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

బాపట్ల (నిజం చెప్పాతాం)ఆంధ్ర ప్రదేశ్ మాజీ సైనికుల చరిత్రలో మొట్ట మొదటి సారి ఎన్నికల ద్వారా ఏర్పడిన రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవాడలోని స్వాతంత్ర్య సమరయోధుల బిల్డింగ్ నందు రాష్ట్ర అడహాక్ కమిటీ కన్వీనర్ కె గోవిందరావు సూచనల మేరకు గౌరవాధ్యక్షులు అన్నే రామారావు మరియు గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు ల సమక్షంలో జరపబడింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి మొదటి రాష్ట్ర అధ్యక్షులుగా తాంద్ర సాంబశివరావు (బాపట్ల), వైస్ ప్రెసిడెంట్ గా పట్నం విశ్వేశ్వర రావు(అనంతపురం), ప్రధాన కార్యదర్శి గా డాక్టర్ సూరెడ్డి శివకుమార్ (రాజమండ్రి), జాయింట్ సెక్రటరీ గా ఇల్లా మన్మథ రావు(శ్రీకాకుళం) మరియు ట్రెజరర్ గా కే ఉమామహేశ్వర రావు (విజయవాడ) లు ప్రమాణం చేశారు. ఇక నుండీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికుల సమస్యలపై పోరాడటానికి మరియు మాజీ సైనికుల కు అందవలసిన సంక్షేమాన్ని అందేవిధంగా సరైన చర్యలు తీసుకోవటానికి నూతన రాష్ట్ర కమిటీ సిద్ధంగా ఉంటుంది అని రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తాంద్ర సాంబశివరావు తెలియ జేశారు. రాష్ట్ర స్థాయిలో ఎన్నికల ద్వారా పటిష్టమైన కమిటీ ఏర్పాటు కోసం అనుభవజ్ఞులు, మేధావులు మరియు సీనియర్ మాజీ సైనికులు పడ్డ శ్రమను వృధాగా పోనీయమని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో స్థానికంగా ఉన్న అన్ని అసోసియేషన్ లను బలోపేతం చేసుకుంటూ అటు ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు ఇటు మాజీ సైనికుల కు వారధిగా కూడా పని చేస్తూ ప్రతి విషయంలోనూ మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు అడహాక్ కమిటీ కన్వీనర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన కె గోవిందరావు సహా సీనియర్ సభ్యులు అందరికీ అధ్యక్షులు తాంద్ర ఆధ్వర్యంలో ధన్యవాదాల తీర్మానం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్పొరేషన్ ఏర్పాటు కు అంగీకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర మంత్రి వర్యులు లోకేష్ బాబు లకు నూతన కమిటీ ధన్యవాదాలు తెలియ జేసి, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో మమేకమై పని చేయుటకు సిద్ధంగా ఉంటాము అని రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు తెలియ జేశారు. నూతన కమిటీ సభ్యులను పలు జిల్లాల మాజీ సైనికులు ఘనంగా సన్మానించారు. అంతిమంగా జాతీయ గీతాన్ని ఆలపించి భారత మాతకు జేజేలు పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుండి మాజీ సైనికులు పాల్గొన్నారు.




# ప్రజల సంక్షేమం కోసం చలివేంద్రాలు ఏర్పాటు

మచిలీపట్నం,మార్చి31,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో వేసవి కాలం దృష్ట్యా ప్రజల సంక్షేమం కోసం పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు జెనసేన పార్టీ బందరు ఇన్చార్జి బండి రామకృష్ణ తెలిపారు.స్థానిక 49వ డివిజన్ లో జనసేన పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బండి రామకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలోనే ఎండ తీవ్రత అధికంగా ఉందని అన్నారు.రాబోయే కాలంలో మండే ఎండల్లో ప్రజలు బయట తిరిగే టప్పుడు తాగునీటికి అవస్థ పడే అవకాశం ఉందని అన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని పార్టీ తరుపున చాలివేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.అలాగే డొక్కు సీతమ్మ పేరు మీద ఇక్కడ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంపుగడవల చౌదరి,గెడ్డం రాజు, వడ్డీ చిరంజీవి కుమార్,పినిశెట్టి రాము,బండి కరుణాకర్,మంత్రి పృధ్వీ, తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ కట్టడాలతో అగచాట్లు...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 31 :- కాకినాడ సూర్యనారాయణ పురం రైల్వే గేటు దగ్గర రోడ్డు మీద కంకర ఇసుక ఐరన్ ఇష్టారాజ్యంగా వదిలేసిన తీరుగా నగరంలో అక్రమ కట్టడాల నిర్మాణం జోరుగా సాగుతున్నదని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ప్రజలకు పాదచారులకు వాహనదారులకు ఇబ్బంది కలిగే విధంగా నిర్మాణాలు జరగడానికి గల ప్రధాన కారణం కాకినాడ కార్పోరేషన్ సిటీ ప్లానింగ్ విభాగ అధికారుల నిర్లక్ష్యం వలన అగచాట్లు ఏర్పడుతున్నాయి. మాఫీయా టీమ్ నిర్వహణ వలన జోరుగా అక్రమ భవంతులు ఏర్పడు తున్నాయన్నారు. సమీక్షలు అజమాయిషీ సస్పెన్షన్ మెమో వంటి చర్యలు శూన్యం కావడం వలన లెక్కచేయని పరిస్థితి కార్పోరేషన్ లో వుందన్నారు. ఫ్లెక్స్ ఫ్రీ సిటీ నిర్వహణలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు అమలు చేయడంలో విఫలం చెందిన అధికారులపై ఎటువంటి చర్యలు లేకపోవడం తగదన్నారు.

